## బ్రెయిన్ డెడ్.. యువకుడి అవయవాల దానం


కందికట్ల తేజ (ఫైల్)

మన్సూరాబాద్, సెప్టెంబర్ 5: బ్రెయిన్ డెడ్ అయిన తమ కుమారుడి అవయవాలను దానం చేసి, మరి కొందరికి ప్రాణం పోశారు ఆ కుటుంబ సభ్యులు. మీర్‌పేటలోని టీఎస్‌ఆర్ నగర్‌కు చెందిన కందికట్ల రవి కుమారుడు కందికట్ల తేజ (20) చదువుకుంటున్నాడు. గత నెల 29న అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో బైకుపై వెళ్తుండగా.. సంతోష్‌నగర్, మిథాని వద్ద గుర్తు తెలియని బైకు ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన తేజను చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానలో చేర్పించారు. ఆరు రోజుల పాటు మెరుగైన వైద్యం అందించినప్పటికీ తేజ ఆరోగ్యం కుదుటపడలేదు. ఈ నెల 4న సాయంత్రం 6.56 గంటలకు తేజకు బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు గుర్తించారు. విషయాన్ని తెలుసుకున్న జీవన్‌ధాన్ సంస్థ ప్రతినిధులు తేజ కుటుంబసభ్యులను కలుసుకొని అవయవదానంపై అవగాహన కల్పించారు. బ్రెయిన్ డెడ్ అయిన అతడి అవయవాలను దానం చేసి.. మరి కొందరికి జీవితాలను ప్రసాదించవచ్చని జీవన్‌ధాన్ సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. మరణించిన తమ కుటుంబసభ్యుడి వల్ల మరి కొందరి జీవితాల్లో వెలుగులు నిండుతాయని తెలుసుకున్న వారు బ్రెయిన్ డెడ్ అయిన తేజ అవయవాలను దానం చేసేందుకు ముందుకొచ్చారు. తేజకు చెందిన రెండు కిడ్నీలు, లివర్, గుండెను దానం చేశారు.

## జంట జలాశయాలకు కొనసాగుతున్న వరద !

సిటీబ్యూరో, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ): జంట జలాశయాలు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ రిజర్వాయర్లకు వరద కొనసాగుతున్నది. ఎగువ ప్రాంతాలు శంకర్‌పల్లి, నవాబ్‌పేట, ఖానాపూర్, వికారాబాద్, పరిగి, చేవెళ్ల, మొయినాబాద్‌లో కురుస్తున్న వానలతో వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఉస్మాన్‌సాగర్‌కు 2200, హిమాయత్‌సాగర్‌కు 1000 క్యూసెక్కుల నీరు మాత్రమే వచ్చి చేరుతుంది. అయితే, ఉస్మాన్‌సాగర్ గరిష్ఠ స్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా.. 1786.45 అడుగుల మేర నీటి నిల్వలు ఉన్నాయి. హిమాయత్‌సాగర్ గరిష్ఠ స్థాయి నీటి మట్టం 1763.50 అడుగులు ఉంటే.. 1760.30 అడుగులకు నీటి నిల్వ ఉంది. దాదాపు రెండున్నర అడుగుల మేర వరద నీరు వచ్చి చేరితే.. జంట జలాశయాల నుంచి గేట్లు ఎత్తి దిగువ మూసీలోకి నీరు వదిలేందుకు జలమండలి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నిండు కుండలా మారిన జంట జలాశయాలను చూసేందుకు సమీప ప్రాంతాల నుంచి సందర్శకులు భారీగా వస్తుండటంతో ఆ ప్రాంతం పర్యాటకులతో ప్రత్యేక కళను సంతరించుకున్నది.

IN THE COURT OF III ADL. JUNIOR CIVIL JUDGE - CUM - III ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS RANGA REDDY DISTRICTAT LB NAGAR
O.S.No.18 OF 2023
Between:
1. Canara Bank, Karmanghat Branch
And
Smt. Neenavath Bodi W/o Neenavath Ramesh aged about 29 years, Occ: Self Employed, H.No.J/S/1/98, Singareni Colony, Saidabad, Hyderabad - 500059 Cell No.9948087762
Take Notice that the Plaintiff Bank have filed the said suit against you for recovery of Rs.2,43,946/- (Term Loan Account No.5488768000045: Rs.1,92,896/- + Covid Loan Account No. 5488755000004 Rs. 51,050/- with interest 12.30% p.a. term loan account 5488768000045 and 9.50% p.a. for covid loan account no. 5488755000004 thereon from 1-12-2022 suit is posted to 11-09-2024 for your appearance before the Hon'ble court and if you fail to appear in person or through an advocate on 11-09-2024 at 10.30 am before the above court, you will be set ex-parte and the suit will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
Y. M. KANTAIAH, Advocate
H.No.8-1-18/49/2, Kranthinagar, Karmanghat, Hyderabad - 500 0079
Cell No:9441697962



## శంషాబాద్ విమానాశ్రయంలో.. నాన్ డ్యూటీపెయిడ్ మద్యం పట్టివేత

సిటీబ్యూరో, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా గోవా నుంచి నగరానికి నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం తరలిస్తున్న ఏడుగురిని రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.12లక్షల విలువ చేసే 415 మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. జగిత్యాలకు చెందిన పల్లెపు వెంకటేశ్, గుండాల శ్రావణ్, శ్రీరాం, కరీంనగర్‌కు చెందిన మెట్టపల్లి రామకృష్ణ, సిద్దిపేటకు చెందిన చల్లారపు రాజిరెడ్డి, సరూర్‌నగర్‌కు చెందిన రఘుగౌడ్, మంచిర్యాలకు చెందిన కె.హరీశ్ యాదవ్‌తోపాటు మరికొంత మంది కలిసి తరచూ విమానాల్లో గోవా వెళ్లి, అక్కడ ఖరీదైన మద్యం కొనుగోలు చేసి నగరానికి తరలిస్తున్నారు. అబ్కారీ నిబంధనల ప్రకారం ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మద్యం తరలించడం నేరం. అయితే, నిందితులు గోవాలో తక్కువ ధరకు కొనుగోలు చేసిన మద్యాన్ని నగరానికి తరలించి.. ఎక్కువ ధరలకు విక్రయిస్తూ అక్రమ వ్యాపారం చేస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గోవా నుంచి శంషాబాద్‌కు వచ్చే విమానాలపై నిఘా పెట్టారు. బుధవారం గోవా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చే విమానాల్లో పెద్ద ఎత్తున నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం తరలిస్తున్నట్లు ముందుగానే తెలుసుకున్న అధికారులు.. పక్కా ప్రణాళికతో ఎయిర్ పోర్ట్ అధికారుల సహాయం తీసుకుని రాత్రి 10 గంటల నుంచి గురువారం తెల్లవారుజాము 3 గంటల వరకు మూడు విమానాల్లో అక్రమంగా మద్యం తీసుకొచ్చిన ఏడుగురిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వారి వద్ద నుంచి రూ.12 లక్షల విలువ చేసే 415 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును శంషాబాద్ ఎక్సైజ్ శాఖ అధికారులకు అప్పగించారు. అబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి, డీసీ పి.దశరథ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్ ఆధ్వర్యంలో జరిపిన ఈ దాడుల్లో ఎస్టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుభాష్, చందర్‌రావు, చంద్రశేఖర్, డీటీఎఫ్ సీఐ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### చండీగర్ నుంచి..

చండీగర్ నుంచి నగరానికి అక్రమంగా నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని తరలిస్తున్న ఓ వ్యక్తిని ముషీరాబాద్ ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి రూ.3.85లక్షల విలువ చేసే 72 మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. ముషీరాబాద్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ కథనం ప్రకారం.. రాజేంద్రనగర్‌లోని అత్తాపూర్‌కు చెందిన గోపాల్ అగర్వాల్ చండీగర్‌లో తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి, నగరానికి తరలిస్తాడు. అనంతరం ఆ మద్యాన్ని రెట్టింపు ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఇందులో భాగంగానే చండీగర్‌లో రూ.1.32 లక్షలతో వివిధ రకాల బ్రాండ్‌లకు చెందిన 72 మద్యం బాటిళ్లను కొనుగోలు చేసి, ఒక వాహనంలో నగరానికి తరలించాడు. గురువారం మధ్యాహ్నం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని మెట్రో స్టేషన్ వద్దకు చేరుకున్న నిందితుడు.. నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని మరో వాహనంలోకి మారుస్తున్నట్టు సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్ తన బృందంతో కలిసి గోపాల్ అగర్వాల్ వాహనాన్ని తనిఖీ చేశాడు. అందులో నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం బాటిళ్లు లభించాయి. దీంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని అతడి వద్ద నుంచి రూ.3.85లక్షల విలువ చేసే 72 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

## ముగ్గురు ఉప కమిషనర్లకు నోటీసులు

ఎల్బీనగర్, సెప్టెంబర్ 5: విధి నిర్వహణలో నిర్లక్ష్యం, సిబ్బంది పర్యవేక్షణలో లోపం నేపథ్యంలో ఎల్బీనగర్ జోన్‌లోని ముగ్గురు ఉప కమిషనర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయంలోని మూడు సర్కిళ్ల బర్త్, డెత్ విభాగంలో సకాలంలో సిబ్బంది విధులకు హాజరు కాకపోవడం విషయంలో ఉప కమిషనర్లకు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా.. సకాలంలో విధులకు అధికారులు, సిబ్బంది హాజరుకాకపోవడం, ఈ అంశంపై పర్యవేక్షణ చేయలేదని నోటీసులు జారీ చేశారు. హయత్‌నగర్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య, ఎల్బీనగర్ ఉప కమిషనర్ సేవా ఇస్లావత్, సరూర్‌నగర్ ఉప కమిషనర్ సుజాతకు జోనల్ కమిషనర్ నోటీసులు జారీ చేశారు.


వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ అక్షాంశ్ యాదవ్

## వాహనాల స్పేర్‌పార్ట్స్ దొంగిలిస్తున్న ముఠా అరెస్టు

ముషీరాబాద్, సెప్టెంబర్ 5: ఆటో మొబైల్ స్పేర్ పార్ట్స్ దొంగిలిస్తున్న ఇద్దరిని ముషీరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి నగదు, స్పేర్ పార్ట్స్ స్వాధీనం చేసుకున్నారు. ముషీరాబాద్ పీఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంశ్ యాదవ్ వివరాలు వెల్లడించారు. ఖాజా హుస్సేన్ (31), యూసుఫ్ పాషా(42) వాహనాలకు సంబంధించిన స్పేర్ పార్ట్స్ దొంగిలించి విక్రయిస్తున్నారు. వీరిపై వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులున్నాయి. కాగా, భోలక్‌పూర్ ఇందిరానగర్‌కు చెందిన అబ్దుల్ ముజీబ్ గత నెలలో తన ద్విచక్ర వాహనాన్ని పార్సిగుట్టలో పార్కింగ్ చేసి.. బార్‌లోకి వెళ్లాడు. తిరిగి వచ్చి చూడగా.. వాహనం చాసిస్ కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల ఆరా తీయగా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి, నిందితులను గుర్తించారు. దొంగతనాలకు పాల్పడుతున్న ఖాజా హుస్సేన్, యూసుఫ్‌ను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రెండు ఎలక్ట్రానిక్ కట్టర్స్, అల్యూమినియం పార్ట్స్, నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వద్ద నుంచి అల్యూమినియం, ఇతర స్పేర్ పార్ట్స్ కొనుగోలు చేస్తున్న మరో ముగ్గురిని కూడా అరెస్టు చేశారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ ఆనంద్‌కుమార్, ఏసీపీ ఎల్.రమేశ్ కుమార్, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జి.రాంబాబు, డీఐ ఎండీ నదీమ్ హుస్సేన్, ఎస్ఐ చలపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 'సీఈఐఆర్ పోర్టల్'లో ఫిర్యాదుతో.. రూ.2 కోట్ల విలువైన 591 ఫోన్లు రికవరీ

**బాధితులకు ఫోన్లు అప్పగించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు**

సిటీబ్యూరో, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ): వివిధ కారణాలతో పోయిన రూ.2 కోట్ల విలువైన 591 సెల్‌ఫోన్లను రాచకొండ సీసీఎస్ పోలీసులు రికవరీ చేశారు. గురువారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించి, కొంత మంది బాధితులకు సెల్‌ఫోన్లను అందజేశారు. సీపీ వివరాలు వెల్లడిస్తూ.. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులు కొందరు సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. ఐఎంఈఐ నంబర్ ఆధారంగా ఆయా సెల్‌ఫోన్లను రికవరీ చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఎల్బీనగర్, మల్కాజిగిరి, భువనగిరి సీసీఎస్ పోలీసులు ఐటీసెల్ విభాగంతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సెల్‌ఫోన్లను రికవరీ చేశారని సీపీ వివరించారు. ఇందులో ఎల్బీనగర్ (339), భువనగిరి (103), మల్కాజిగిరి (149) సీసీఎస్‌ల నుంచి రికవరీ చేశామన్నారు. ఇప్పటి వరకు రాచకొండ పోలీసు కమిషనరేట్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌కు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా 3213 ఫోన్లను రికవరీ చేసినట్టు వెల్లడించారు. ఈ ఫోన్లకు సంబంధించి అదనపు సీపీ ఎం.శ్రీనివాసులు నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అలాగే, ఎల్బీనగర్ సీసీఎస్ (కె.నరేందర్, వై.మల్లిఖార్జున్, జె.జవహర్), మల్కాజిగిరి సీసీఎస్ (ఎ.సతీశ్వర్‌రాజ్, రఘురామ్‌రెడ్డి, సీహెచ్. అంకమ్‌రావు, శ్రీనివాస్), భువనగిరి (వి.మధుసూదన్ రెడ్డి, ఎస్.శ్రీనివాసన్, ఎస్‌కే.మహ్మద్, పి.సైదులు) ఆయా ప్రత్యేక బృందాలలో ఉన్నారని సీపీ తెలిపారు.

## ఫోన్ల ట్యాపింగ్ కేసులో.. 10వ తేదీకి తీర్పును రిజర్వు చేసిన కోర్టు

**తదుపరి ఉత్తర్వులు జారీ వరకు మధ్యంతర బెయిల్ కొనసాగింపు**

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ): ఫోన్ల ట్యాపింగ్ కేసులో మధ్యంతర ఉత్తర్వుపై కొనసాగుతున్న అదనపు ఎస్పీ భుజంగరావుకు ఇచ్చిన గడువు ముగియడంతో.. అదనంగా మరో 45 రోజులు మధ్యంతర బెయిల్‌ను కొనసాగించేందుకు దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఈ నెల 10న బెయిల్‌పై ఉత్తర్వులు జారీ చేసేందుకు కోర్టు సిద్ధమవుతున్నది. హైదరాబాద్‌లోని క్యాంటినెంటల్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స కోసం అతడే చేరాడు. అత్యవసర విభాగంలో చికిత్స కొనసాగుతున్నది. గతంలో మంజూరైన 15 రోజుల మధ్యంతర ఉత్తర్వు గడువు బుధవారంతో పూర్తి కావడంతో.. అదనంగా 45 రోజుల సమయాన్ని కేటాయించాలని న్యాయవాది కోరారు. గుండె సంబంధిత వ్యాధి కారణంగా కోర్టుకు హాజరుకాలేదని, అనారోగ్యం నేపథ్యంలో నిందితుడిని జ్యుడీషియల్ కోర్టుకు తరలించలేదన్నారు.

## గ్రేటర్ జోన్ ఆర్టీసీ ఈడీగా సి.వినోద్ కుమార్



సిటీబ్యూరో, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ): గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సి.వినోద్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఏడాది పాటు ఈడీగా విధులు నిర్వర్తించిన అనుభవం కూడా అతడికి ఉన్నది. కాగా, ఇప్పటి వరకు ఈడీగా బాధ్యతలు నిర్వర్తించిన వెంకటేశ్వర్లు రిటైర్డయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సి. వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా సురక్షిత ప్రయాణం కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య మరింత పెరిగేలా పనిచేస్తామన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న సీపీ సుధీంద్ర

## 'గుడిమల్కాపూర్' దోపిడీని ఛేదించిన టాస్క్‌ఫోర్స్

**ఐదుగురు సభ్యులున్న ముఠా అరెస్ట్**


**రూ. 43.8 లక్షల నగదు స్వాధీనం**

సిటీబ్యూరో: నగల దుకాణం ఉద్యోగి నుంచి ఒక పథకం ప్రకారం దోపిడీ చేసిన ఓ ముఠాను సౌత్ వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ సుధీంద్ర వివరాలను వెల్లడించారు. బంజారాహిల్స్‌లో ఉన్న తిబారుమల్ నగల దుకాణంలో రోజు వారీగా వచ్చే డబ్బును రాత్రి దుకాణం మూసేసిన తర్వాత సంస్థ మేనేజర్, క్లర్కులు ఇంటికి తీసుకెళ్తారు. మరుసటి రోజు ఉదయం దుకాణం తెరిచిన తరువాత తీసుకొచ్చి.. ఆ నగదును బ్యాంకులో డిపాజిట్ చేస్తారు. ఈ క్రమంలోనే గత నెల 30వ తేదీ రాత్రి అందులో పనిచేసే మేనేజర్, మరో ఉద్యోగి కలిసి ఆ రోజు వచ్చిన కలెక్షన్ డబ్బును తీసుకొని వెళ్తుండగా.. గుడిమల్కాపూర్‌లో ఒక ముఠా ఎయిర్ పిస్టల్‌తో బెదిరించి దోపిడీకి పాల్పడింది. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

### మాజీ ఉద్యోగి సమాచారంతోనే..

గతంలో శ్రావణ్ అనే వ్యక్తి ఆ దుకాణంలో పనిచేసి.. ఆ తర్వాత పని మానేశాడు. అతడికి రోజువారీగా వచ్చే కలెక్షన్ డబ్బులు ఇంటికి తీసుకువెళ్లే విషయం తెలుసు. అత్తాపూర్‌కు చెందిన సర్ధార్ హర్‌ప్రీత్ సింగ్ రిషీ, సర్ధార్ గురుజీత్ సింగ్ రాజ్ సోదరులు. మహ్మద్ గుహఫ్రాన్ ఇల్హా అలియాస్ అబ్బు, మన్‌ప్రీత్ సింగ్, శ్రావణ్ దేశిట్టి స్నేహితులు. మార్చి నెలలోనే దోపిడీ చేయాలని ప్లాన్ చేశారు. అత్తాపూర్‌లో జరిగిన ఒక హత్య కేసులో సోదరులు జైలుకు వెళ్లడంతో ప్లాన్ వాయిదా పడింది. ఇటీవల జైలు నుంచి బయటకు వచ్చారు. ఈ నెల 30న మేనేజర్, మరో ఉద్యోగి క్యాష్ కలెక్షన్‌తో ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారనే సమాచారాన్ని శ్రావణ్ ఈ ముఠాకు చేరవేశాడు. క్యాష్ తీసుకెళ్తున్న బాధితులు వాహనాన్ని అత్తాపూర్‌లో ఆపారు. ఒకరు పాన్ తీసుకుంటుండగా, మరొకరు క్యాష్‌బ్యాగ్‌ను పట్టుకొని నిలబడ్డాడు. దీంతో హర్‌ప్రీత్ గ్యాంగ్ అక్కడికి చేరుకొని.. తమ వద్ద ఉన్న ఎయిర్ పిస్టల్‌తో బెదిరించి క్యాష్‌బ్యాగ్ లాక్కొని పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. సౌత్ వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం ఈ ముఠాను అరెస్ట్ చేసి రూ. 43.80 లక్షల నగదు, ఫోన్లు, ఎయిర్ పిస్టల్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

## 'రాజేంద్రనగర్ డీసీ రవికుమార్‌ను బదిలీ చేయాలి'


జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘం నాయకులు

బండ్లగూడ, సెప్టెంబర్ 5: రాజేంద్రనగర్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగుల పట్ల డీసీ రవికుమార్ తన ఇష్టానుసారంగా మాట్లాడుతూ.. కించ పరుస్తున్నారని పలువురు ఉద్యోగులు నిరసన తెలిపారు. వీరికి మద్దతుగా ఉద్యోగ సంఘల నాయకులు కూడా హాజరయ్యారు. కార్యాలయం ఎదుట డీసీ డౌన్ డౌన్, డీసీని బదిలీ చేయాలంటూ నినాదాలు చేశారు. తమకు సెలవులు ఇవ్వడం లేదని, సెలవులు అడిగితే కసురుకుంటున్నారని వాపోయారు. ఈ విషయంపై డీసీ రవికుమార్‌ను వివరణ కోరగా.. సక్రమంగా పనిచేయాలని ఉద్యోగులను ఆదేశించడంతో తనపై లేనిపోని అరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగులు సమయాపాలనను పాటించకపోవడంతో పాటు డ్యూటీలో సక్రమంగా పనిచేయడం లేదన్నారు. వాటిన్నింటిపై నిలదీయడంతో తనపై అబండాలు వేస్తున్నారని పేర్కొన్నారు.

## చేపల కోసం వెళ్లి.. చెరువులో గల్లంతు

**మృతదేహం కోసం ఎన్డీఆర్‌ఎఫ్ బృందం గాలింపు**

**పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో ఘటన**


షబ్బీర్ (ఫైల్)

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 5: చేపలు పట్టేందుకు వెళ్లిన ఓ యువకుడు చెరువులో గల్లంతయ్యాడు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫాక్స్‌సాగర్ చెరువులో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. సుభాష్‌నగర్ డివిజన్ రోడామేస్త్రీనగర్ ప్రాంతానికి చెందిన షబ్బీర్ (35) జీడిమెట్లలో ఫ్యాబ్రికేటర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం సాయంత్రం సమీపంలోనే ఉన్న ఫాక్స్‌సాగర్ చెరువులో చేపలు పట్టేందుకు మరో ఇద్దరు స్నేహితులతో కలిసి వెళ్లాడు. చేపలు పడుతున్న క్రమంలో కాలు జారీ చెరువులో పడి గల్లంతయ్యాడు. స్నేహితులు ఎంత వెతికినా కనిపించకపోవడంతో అతడి కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సాయంత్రం వరకు మృతుడి కోసం ప్రయత్నాలు చేశారు. గురువారం ఉదయం నుంచి కూడా తిరిగి ఎన్డీఆర్‌ఎఫ్ బృందంతో కలిసి బోటు సహాయంతో గాలిస్తున్నారు. మృతుడికి నలుగురు ఆడ పిల్లలు ఉన్నారని, గంటల తరబడి వెతికినా మృతదేహం కనిపించకపోవడంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు, ఎన్డీఆర్‌ఎఫ్ బృందం, గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహం కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

## రాళ్లతో ఆర్టీసీ బస్సుపై దాడి.. కేసు నమోదు

వెంగళరావునగర్, సెప్టెంబర్ 5: ఆర్టీసీ బస్సుకు దారి ఇవ్వకుండా బైక్‌ను అడ్డంగా నడిపించాడు. ఆపై బస్సులోకి చొరబడి, బస్సు డ్రైవర్‌ను దూషించి రాళ్లతో బస్సు అద్దాలను ధ్వంసం చేసిన ఆగంతకులు ఉడాయించారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్‌కు వెళ్లే ఆర్టీసీ సిటీ బస్సు బుధవారం సాయంత్రం జవహర్‌నగర్ వద్దకు రాగానే ఇద్దరు ఆగంతకులు బైక్‌పై ప్రయాణిస్తూ.. బస్సుకు దారి ఇవ్వకుండా అడ్డుగా నడిపారు. దీంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్ శ్రీరాములు పదే పదే హారన్ మోగించినా.. వారు దారి ఇవ్వలేదు. ఆ తర్వాత ఇద్దరు ఆగంతకులు బస్సుకు అడ్డుగా తమ ద్విచక్ర వాహనం ఆపి, బస్సులోకి ప్రవేశించి డ్రైవర్ శ్రీరాములు, కండక్టర్ యాదయ్యను దూషించారు. మధ్యలో ఓ వ్యక్తి వచ్చి వారికి నచ్చజెప్పడంతో గొడవ సద్దుమణిగింది. అయితే, ఆ బస్సు వెంగళరావునగర్‌లోని అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్దకు రాగానే ఆ ఇద్దరు ఆగంతకులు బస్సుపై రాళ్లు రువ్వడంతో వెనుక వైపు ఉన్న అద్దాలు పగిలిపోయాయి. బస్సు డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జాయింట్ కలెక్టర్‌కు బెయిల్

**లక్ష చొప్పున ఇద్దరి పూచీకత్తు సమర్పించాలి: ఏసీబీ కోర్టు**

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 5 (నమస్తే తెలంగాణ): జాయింట్ కలెక్టర్ భూపాల్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఏసీబీ కోర్టు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. షరతుల ప్రకారం రూ.లక్ష చొప్పున ఇద్దరి సొంత పూచీకత్తును కోర్టుకు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. సోమవారం, గురువారం ఏసీబీ కార్యాలయంలో అధికారుల ఎదుట హాజరుకావాలని, అధికారుల సమక్షంలో సంతకం చేయాలని ఆదేశించింది. పాస్‌పోర్టును సైతం కోర్టుకు జమ చేయాలని, కోర్టు అనుమతి లేనిదే దేశం విడిచి వెళ్లకూడదని కోర్టు పేర్కొంది. కేసు గురించి విచారణాధికారికి సహకరించాలని, చార్జిషీట్ దాఖలు చేసేంత వరకు అధికారుల విచారణ సమయంలో పూర్తి సమాచారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కాగా, విచారణ నిమిత్తం కోర్టు కస్టడీకి అప్పగించాలని అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాల సేకరణ కోసం అధికారులు చేపట్టే విచారణకు తలొగ్గి అనుకూలంగా వ్యవహరించాలని కోర్టు సూచించింది. సాక్షులను, సాక్ష్యాధారాలను ప్రభావితం చేసేందుకు ఉపక్రమించరాదని తెలిపింది. అలాంటి చర్యలు కోర్టు దృష్టికి వస్తే బెయిల్ తిరస్కరించే అవకాశం ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. ఇదే కేసులో ఉన్న సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ కొనసాగుతున్నదని, ఈ కేసుకు కావాల్సిన సాక్ష్యాధారాలను, వారి వాంగ్మూలాలను నమోదు చేయాల్సి ఉన్నదని కోర్టు తెలిపింది. బాధితుడు జక్కిడి ముత్యంరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అవినీతి నిరోధక శాఖ అధికారులు కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్‌రెడ్డి రూ.8లక్షలు డిమాండ్ చేసినట్టు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారని, ధరణి వెబ్‌సైట్‌లో ప్రొహిబిటెడ్ లిస్ట్ నుంచి 14 గుంటల భూమిని తొలగించాలని కోరడంతో.. ఈ పని పూర్తి చేసేందుకు సదరు డబ్బులను స్వీకరించారనే ఆరోపణలు ఉన్నాయని, భవిష్యత్ విచారణ కొనసాగించేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు. జాయింట్ కలెక్టర్ ఆదేశానుసారం తాను రూ. 8లక్షలు డిమాండ్ చేశానని సీనియర్ అసిస్టెంట్ తెలిపినట్టు విచారణలో వెల్లడైందని, దీనిపై మరింత సమాచారాన్ని రాబట్టాల్సి ఉందన్నారు. జాయింట్ కలెక్టర్‌కు ఫోన్ చేసి.. డబ్బులు ఎక్కడికి తీసుకురావాలో అడగమని ఏసీబీ అధికారులు తెలపడంతో సీనియర్ అసిస్టెంట్ ఫోన్ చేయగా.. పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్‌రోడ్డు వద్దకు డబ్బులు తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ సూచించాడు. బాధితుడి కారులో డబ్బులు తీసుకుని జాయింట్ కలెక్టర్‌కు అందిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు పట్టుకున్న విషయం పట్ల సీన్ ఆఫ్ అఫెన్స్ చిత్రాన్ని రూపొందించనున్నారు. గురువారం జమానత్‌లను కోర్టుకు సమర్పించిన అనంతరం జైలుకు రిలీజింగ్ ఆర్డర్ వస్తుంది. శుక్రవారం ఉదయం జైలు నుంచి విడుదల కానున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్


**ఓం శివదుర్గా జ్యోతిష్యం**

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085
NT-331742

**TRAINING**


★Boost your Career with Certified IT Trainers! We provide Software Training with Placement Assistance at ISAPI LEARN, Boduppal. Contact: 9059888044.
NT-332526

**PACKERS & MOVERS**



★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-332636

**GOLD FINANCE**



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-332623

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618.
NT-333108


**CHITS**

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899.
NT-333101

**BUSINESS OFFER**


★మంచి ప్రాఫిట్‌గల బిజినెస్‌కి బిస్కెట్స్ & జనరల్ ఐటమ్స్ హోల్‌సేల్ చేయడానికి ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్స్ కావలెను. 8106734546.
NT-332644

**OLD AGE HOME**



★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083.
NT-331743

**PLOT FOR SALE**



★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142.
NT-326216

**PLOT FOR SALE**

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027.
NT-331722

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299.
NT-339550

★ఫ్యూచర్ సిటీ: కేవలం 8 లక్షలకే DTCP వెంచర్‌లో సామాన్యుడికి అందుబాటు ధరలో ప్లాట్ రేరా గేటెడ్. సంప్రదించండి: 9640878566.
NT-336711

★DTCP Layout @ Nandiwanaparthy (Yacharam) 10,299/- per Sq.yd.; YDTA Layout Yadagirigutta 9,299/- per Sq.yd. Call for more Details: 9553147826.
NT-325791

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785.
NT-331727

**HMDA PLOTS**

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322.
NT-336701

**WANTED**



★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్+ అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9908305232.
NT-333110

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709.
NT-336708

★RTC X రోడ్స్, అశోక్‌నగర్ బాయ్స్ హాస్టల్లో వంటమాస్టర్‌గా & స్వీపర్‌గా స్త్రీలు/పు భార్యాభర్తలైన కావలెను. మంచి జీతం, ఉచిత వసతి + భోజనం. ఫోన్: 9949338350.
NT-PB

★టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, హైదరాబాద్ ఫ్యాక్టరీలో పని చేయుటకు అనుభవజ్ఞులైన & అర్హత కలిగిన వెల్ఫేర్ ఆఫీసర్ అభ్యర్థులు కావలెను. అర్హత: ఇండస్ట్రియల్ రిలేషన్స్ & పర్సనల్ మేనేజ్‌మెంట్‌నందు రెండు సం|| వ్యవధి కాకుండా ఏదైనా డిగ్రీ/డిప్లొమా కలిగి ఉండవలెను. కనీసం 5 సం|| అనుభవం కలిగి ఉండవలెను. తెలుగు & ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం కలిగి ఉండవలెను. ఆసక్తి కలిగిన అభ్యర్థులు పూర్తి వివరాలతో పాస్‌పోర్ట్ సైజు ఫోటో కలిగిన బయోడేటాను 7 రోజుల లోపల tateam@tasl.aero ఇ-మెయిల్‌కు పంపగలరు.
NT-333118

**WANTED**

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16 K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640258899 / 9640468899.
NT-331758-All

**CHANGE OF NAME**

★I, KARANAM RATNAM, W/o. Karanam Manoranjan Babu, R/o. Flat No. 222, Venkatadri Block, H.No. 11-6-207/2, Venkateswara Colony, Saroornagar, R.R. Dist., T.S. has Changed My Name and shall hereafter be known as KARANAM RATNA.
NT-334714

★I, PARAMESHWAR PASUPULETI, S/o. Sitaramaiah Pasupuleti, R/o. Mithila Nagar, Qutubullapur (Mdl.), Medchal-Malkajgiri Dist., Hyd. I have My Surname spelling correction from PASUPULATEE to PASUPULETI.
NT-331744

★I, SITARAMAIAH PASUPULETI, My Son PARAMESHWAR PASUPULETI, R/o. Mithila Nagar, Qutubullapur (Mdl.), Medchal-Malkajgiri Dist., Hyd-90, having Surname spelling correction from PASUPULATEE to PASUPULETI.
NT-331744

★I, KANNOJU MADHAVI, W/o. Sudhakar, R/o. H.No. 1-17/4, Kothur (V), Kandukur (M), R.R. Dist., T.S. I have Changed My Name from DEVOJI GOVINDAMMA to KANNOJU MADHAVI.
NT-333117

★I, V S RAJANI, W/o. Ram Chander Rao Macharla, R/o. Plot No. 9P, BDL Colony, Vanasthalipuram, Rangareddy, T.S. Changed My Name as RAJINI MACHARLA. Henceforth, I shall be known as RAJINI MACHARLA.
NT-334714

**LOST**

★I, DODDABOINA SRINIVAS, S/o. Doddaboina Ramaswamy, H.No. 7-40, Simhapuri Colony, Nagaram, Keesara Mandal, Medchal-Malkajgiri (D), Hyd-500 083, T.S. Lost My Original Passport No: A3613570, issued on 21/08/1997, has been Missing while shifting our house. If found, Call: 7999992273.
NT-332643

★I, Smt. BAZAR RAMYA, W/o. Jagannadh Goud, Resident of H.No. 2-19-59/59, Seeta Rama Colony, Kalyanpuri, Uppal Village and Mandal, Medchal-Malkajgiri District, TS-500 039. Regd. Sale Deed Doct.No. 312/2005, Plot No. 54, measuring 200 Square Yards, Located at Parvatapur Village, Regd. at S.R.O. Ghatkesar. I have Misplaced above said Original Sale Deed Document while shifting the house from 2-10-12, Uppal to 2-19-59/59 Sitharama Colony, Kalyanpuri, Uppal. If found, pls. Contact me on Ph: 9866349373.
NT-332643

★నేను నాగాని రాహుల్ కుమార్, S/o. నాగాని రవీందర్, R/o. 6/9/81, ఓల్డ్ WS కాలనీ, శివరాంపల్లి-500 052. నా పాస్‌పోర్ట్ B.No. S7776366, బైక్‌పై ప్రయాణిస్తుండగా తేది: 28/08/24న అత్తాపూర్ రోడ్‌లో పోయినది. ఎవరికైనా దొరికితే కాల్ చేయండి: 9989856347.
NT-04167

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం)
ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205